


# *Christ in Hebrews - హెబ్రీ పత్రికలో క్రీస్తు (అభిషిక్తుడు)*

*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*

1. ***The Speaking God – మాట్లాడే దేవుడు:***

**Hebrews(హెబ్రీయులకు) 1:1,2**

పూర్వకాలమందు నానాసమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో **మాటలాడిన దేవుడు**

2 ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా **మనతో మాటలాడెను**. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను.

2. ***The Sin Purger - పాపములు పరిహరించువాడు:***

**Hebrews(హెబ్రీయులకు) 1:3**

ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును,(లేక, ప్రతిబింబమును) ఆయన తత్వముయొక్క మూర్తి మంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, **పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి**, దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై,

3. ***The deliverer - విడిపించువాడు :***

**Hebrews(హెబ్రీయులకు) 2:15**

జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని **విడిపించుటకును,** ఆయనకూడ రక్తమాంసములలో పాలివాడాయెను.

4. ***The Apostle - అపోస్తలుడు:***

**Hebrews(హెబ్రీయులకు) 3:1**

ఇందువలన, పరలోకసంబంధమైన పిలుపులో పాలు పొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానికి **అపొస్తలుడును** ప్రధానయాజకుడునైన యేసుమీద లక్ష్యముంచుడి.




5. ***The High Priest - ప్రధానయాజకుడు:***

**Hebrews(హెబ్రీయులకు) 4:14**

ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన **యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు** గనుక మనము ఒప్పుకొనినదానిని గట్టిగా చేపట్టుదము.

6. ***The Forerunner - మన ముందు నడుచువాడు:***

**Hebrews(హెబ్రీయులకు) 6:20**

నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున **ప్రధానయాజకుడైన యేసు** అందులోనికి మనకంటె ముందుగా మన పక్షమున ప్రవేశించెను.

7. ***The Coming One- వచ్చుచున్నవాడు:***

**Hebrews(హెబ్రీయులకు) 10:37**

ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది, వచ్చుచున్నవాడు **ఆలస్యముచేయక వచ్చును.**